# ఆదాయపన్ను

## FINANCIAL YEAR 2019-20 ASSESSMENT YEAR 2020-21

టి.యం.భాష సీనియర్ లెక్చరర్, ఖజానా మరియు లెక్కల శాఖ

1. ప్రస్తుతము ఇండియాలో ఆదాయపన్ను విధించడానికి రెండు యాక్ట్‌లు అమలులో ఉన్నాయి. మొదటిది ది ఇన్‌కమ్ ట్యాక్స్ యాక్ట్-1961. రెండవది పార్లమెంటులో ప్రతి సంవత్సరము పాసుకాబడే ఫైనాన్స్ యాక్ట్.

2. సెక్షన్ 192 ఇన్‌కమ్ ట్యాక్స్ యాక్ట్-1961 ప్రకారము, ఉద్యోగులకు/పెన్షనర్లకు జీతాలు/పెన్షనులు. డ్రా చేసి చెల్లించే అధికారి (డి.డి.ఒ) వారి నుండి పైన తెలిపిన చట్టాలలోని నిబంధనల ప్రకారము ఆదాయ పన్ను రికవరీ చేసి ప్రభుత్వానికి జమ చేయాలి.

3. కాబట్టి, సంబంధిత ఉద్యోగులు/పెన్షనర్లు, ఫైనాన్షియల్ ఇయర్ 2019-20/అస్సెస్‌మెంట్ ఇయర్ 2020-21లో (అంటే 1.4.2019 నుండి 31.3.2020) తమ ఆదాయనికి సంబంధించిన వివరాలు, తగ్గింపుల వివరాలు సంబంధిత డి.డి.ఒ.లకు సమర్పించాలి.

4. ట్యాక్సబుల్ ఇన్‌కమ్ లెక్కించే క్రమంలో, మొత్తాలను రౌండ్‌డెడ్ ఆఫ్ ఇన్ మల్టీపుల్ ఆఫ్ రూ.10/-కు సవరించాలి.

-సెక్షన్ 288-ఎ

అలాగే ఆదాయ పన్ను లెక్కించే క్రమంలో మొత్తాలను రౌండ్‌డెడ్ ఆఫ్ ఇన్ మల్టీపుల్ ఆఫ్ రూ.1/-కు సవరించాలి.

-సెక్షన్ 288-బి

5. మహిళా ఉద్యోగులకు/మహిళా పెన్షనర్లకు పన్ను స్లాబులలో ఎటువంటి మినహాయింపులు/ రాయితీలు లేవు.

6. గత సంవత్సరాలకు సంబంధించిన జీతాలు/పెన్షను బకాయిలు(ఎరియర్స్ ఆఫ్ సాలరీ/పెన్షన్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పొందితే, గతంలో ఈ మొత్తాలపై ఎటువంటి పన్ను చెల్లించనట్లయితే, సదరు ఉద్యోగి/పెన్షనరు సెక్షన్ 89 ప్రకారము రీలీఫ్ పొందవచ్చు.

7. పన్నును మదింపు చేసి, ఆదాయ పన్ను శాఖ వారికి దాఖలు చేసే పత్రాన్ని (రిటర్న్) గా పరిగణిస్తారు. ప్రస్తుతము ఉన్న నిబంధనల ప్రకారము ఉద్యోగులు/పెన్షనర్లు తమ రిటర్నులను ప్రతి సంవత్సరము జూలై 31 తేదీ నాటికి, ఆదాయ పన్నుశాఖ వారికి సమర్పించాలి.

-సెక్షన్ - 139

8. 2019-20 Finacial Year 2020-21 Assessment year ఆదాయపన్ను స్లాబులు ఈ క్రింది తెలిపిన విధంగా ఉన్నాయి.

| Taxable Income | 60సం॥లోపు (1) | 60 సం॥పైన 80సం॥లోపు(2) | 80సం॥పైన (3) | పన్ను రేటు(4) |
|---|---|---|---|---|
| | 2,50,000 | 3,00,000 | 5,00,000 | పన్నులేదు |
| | 2,50,001నుండి 5,00,000వరకు | 3,00,001నుండి 5,00,000వరకు | - | 5% |
| | 5,00,001నుండి 10,00,000వరకు | 5,00,001నుండి 10,00,000వరకు | 5,00,001నుండి 10,00,000వరకు | 20% |
| | 10,00,000పైన | 10,00,000పైన | 10,00,000పైన | 30% |

9. సెక్షన్ 2(45) ప్రకారము టోటల్ ఇన్‌కమ్(లేదా) ట్యాక్సబుల్ ఇన్‌కమ్ అంటే గ్రాస్ టోటల్ ఇన్‌కమ్ నుండి చాప్టర్ VI(A) (సెక్షన్ 80సి నుండి సెక్షన్ U వరకు) తగ్గింపులు చేసిన తరువాత వచ్చు మొత్తము అని అర్థము.

10. పన్ను చెల్లించాల్సిన ఆదాయము (ట్యాక్సబుల్ ఇన్‌కమ్/టోటల్ ఇన్‌కమ్) రూ.5,00,000ల కంటే తక్కువగా ఉంటే అట్టి వారికి, వారిపై విధించిన ఆదాయ పన్నుగాని లేక రూ.12,500-గాని, ఏది తక్కువ అయితే అంత మొత్తము రిబేటుగా (Rebate) గా పొందవచ్చు.

-సెక్షన్ 87-ఎ.

11. ఉద్యోగుల/పెన్షనర్ల ఆదాయము 50లక్షల కంటే ఎక్కువ కోటి కంటే తక్కువ ఉంటే, అట్టి వారికి, ఆదాయపు పన్ను మదింపు చేసిన తరువాత, ఆదాయ పన్నుపై 10శాతము ఒక వేళ ఆదాయము కోటి కంటే ఎక్కువయితే, అట్టి వారికి ఆదాయపన్నుపై 15శాతము సర్‌ఛార్జీ విధిస్తారు.

12. ఆదాయపన్ను మదింపు చేసిన తరువాత, ఆదాయ పన్నుపై 4శాతము ఆరోగ్య మరియు విద్య (సెస్సు) విధించాలి.

13. ఆదాయ పన్ను పరిధిలోనికి వచ్చే ఉద్యోగులు/పెన్షనర్లు ఈ క్రింది విషయాలు పాటించాలి.

(ఎ). పాన్ కలిగి ఉండాలి. దానిని తన డిడిఒకు తెలియచేయాలి

- సెక్షన్ 139 ఎ.

(బి). ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మీరు చెల్లించాల్సిన పన్ను రూ.10,000లకంటే ఎక్కువగా ఉంటే దానిని అడ్వాన్సు రూపంలో వాయిదాల ద్వారా ప్రతిమూడు నెలలకు ఒకసారి చెల్లించాలి. అంటే సెప్టెంబర్ 15లోపు 30శాతము, డిసెంబర్ 15లోపు 60శాతము, మార్చి 15లోపు 100శాతము చెల్లించాలి.

(సి) జీతము/పెన్షను ఒకే ఇంటిపై ఆదాయము, ఫిక్స్‌డ్ డిపాజిట్ల మీద వడ్డీ లేదా ఇతర ఆదాయము కలవారు(బిజినెస్ ఆదాయము ఉన్న వారికి కాదు) ఐ.టి.ఆర్-I.(సహాజ్) ఫారాన్ని రిటర్ను దాఖలు చేయడానికి వినియోగించాలి.

(డి) జీతము/పెన్షన్ ఒక ఇంటి కంటే ఎక్కువ ఇళ్ళ ద్వారా ఆదాయము, ఇతర ఆదాయము మరియు (క్యాపిటల్ గెయిన్) ఉన్నవారు (బిజినెస్ ఆదాయము ఉన్నవారు కాదు) ఐ.టి.ఆర్.-II ఫారాన్ని రిటర్న్ దాఖలు చేయడానికి వినియోగించాలి.

(ఇ) ఆదాయపు పన్ను చెల్లించి, రిటర్న్ దాఖలు చేయకపోతే దానిని Assessment year ముగిసే లోపు అంటే మార్చి 31లోపు సమర్పించాలి. లేకపోతే రూ.5000 పెనాల్టీ విధిస్తారు. సెక్షన్ 271-ఎఫ్.

(ఎఫ్) గడువు తేది నాటికి మీరు పన్ను చెల్లించాల్సి ఉంటే అప్పుడు నెలకు 1 శాతము వడ్డీ చొప్పున జరిమాన కట్టాల్సి

వుంటుంది.

14. ఆదాయ పన్ను పరిధిలోనికి వచ్చే ఉద్యోగులు/పెన్షనర్లకు సంబంధించిన క్లెయిమ్స్ డ్రాచేసే డిడిఒలు ఈ(క్రింది తెలిపిన విషయాలను పాటించాలి.

(ఎ) ఆదాయ పన్ను శాఖ నుండి టాన్(TAN) పొందాలి. సెక్షన్ 203-ఎ.

(బి) ఆదాయ పన్నును సరిగ్గా మదింపు చేసి, ఉద్యోగులు/పెన్షనర్ల నుండి రికవరీ చేయాలి సెక్షన్-192.

(సి) ఎవరైనా ఉద్యోగులు/పెన్షనర్లు పాన్ సమర్పించకపోతే అట్టి వారి నుండి సెక్షన్ 206-AA మరియు సెక్షన్ 139AAలో తెలిపిన విధంగా ఎక్కువ శాతము పన్నును రికవరీ చేయాలి.

(డి) రికవరీ చేసిన ఆదాయ పన్నును ప్రభుత్వానికి నిర్ణయించిన తేది లోపల చెల్లించాలి సెక్షన్-200, రూల్ 30.

(ఇ) ఉద్యోగులు/పెన్షనర్ల ఆదాయ పన్ను రికవరీకి సంబంధించిన సర్టిఫికెట్ ఇవ్వాలి.
సెక్షన్ 203, రూల్ 31

(ఎఫ్) Quarterly Statement 24Q, 26Q, (30జూన్, 30సెప్టెంబర్, 31డిసెంబర్, 31 మార్చి) వరుసగా జూలై 15, అక్టోబర్15, జనవరి 15, మే 15లో ఆదాయ పన్ను శాఖ వారికి సమర్పించాలి.

15. ఈ(క్రింద పేర్కొన్న అంశాలు ఆదాయముగా పరిగణించాలి.

(a) PAY, PP, SP, FR49 ప్రకారం పొందిన మొత్తం
(b) HRA/AHRA
(c) DA/DR, DA Arrears, DR Arrears
(d)Pension, Additional, quantum of Pension
(e)I.R. Bonus, Subsistance Allowance, CCA, Medical Allowance
(f)Leave Salary Surrender of E.L value
(g) Arrears of Salary/Pension received in between 1.4.2019 to 31.3.2020
(h) Wages, Fee, Commission
(i) Advance Salary
(j) Servant Allowance, Deputation Allowance over time Allowance

16. ఈ క్రింద పేర్కొన్న అంశాలు ఆదాయంగా పరిగణించరు.

(a) Gratuity, Commutation value
(b) Encashment of E.L./HPL, after retirement /death
(c) GIS, FBF, AP/TSGLI
(d) L.T.C./T.A/TTA/FTA
(e) GPF/AP/TSGLI నుండి అప్పుగా పొందిన మొత్తాలు.
(f) Exgratia paid to employees /Legal heirs.
(g) Boarder area Allowance/Remote area Allowance )
(h) Disturbed area Allowance
(i) Special Compensetory Allowance

17.వృత్తి పన్ను(Professional tax) ఆదాయం నుండి మినహాయింపు కలదు సెక్షన్ 16(iii)

18. ఆదాయంలో, ప్రామాణిక తగ్గింపు (Standard Deduction) క్రింద 50,000లు కలదు. సెక్షన్ 16(1a) మరియు (172(Viii) Clause (V)

19. ఇంటి అద్దె మినహాయించడానికి (అద్దె ఇంట్లో కాపురం చేస్తూ, యజమాని ద్వారా ఇంటి అద్దె పొందేవారు) ఈ క్రింద తెలిపిన ఫార్ములా ప్రకారము, ఏది తక్కువ అయితే అంత మొత్తం మినహాయింపుగా పొందవచ్చు. సెక్షన్ 10(13ఎ).

(ఎ) యజమాని నుండి ఇంటి అద్దె భత్యంగా పొందిన మొత్తం
(బి) ఇంటి అద్దెగా చెల్లించిన మొత్తం - మూల వేతనములు + డిఎలో 10శాతము
(సి) మూల వేతనము + డిఎలు 40శాతము
(డి) ముంబాయి, కొల్‌కత్తా, ఢిల్లీ, చెన్నై, వారికి మూలవేతనం + డిఏలలో 50శాతము.

20. ఎవరైనా హెచ్‌ఆర్‌ఏ రూపంలో ఎటువంటి ఆదాయం పొందకుండా అద్దె చెల్లిస్తున్నట్లయితే అట్టి వారికి, ఈ క్రింది ఫార్ములా ప్రకారము వచ్చిన మొత్తంలో ఏది తక్కువ అయితే అంత మొత్తము మినహాయింపుగా పొందవచ్చు. సెక్షన్-80GG.

(ఎ) ఇంటి అద్దెగా చెల్లించిన మొత్తం - మొత్తం ఆదాయంలో 10శాతము.
(బి) నెలకు రూ.5000
(సి) మొత్తం ఆదాయంలో 25 శాతము.

21. ఇంటి అద్దె మినహాయింపు విషయంలో నెలకు రూ.3000 మించి అద్దె చెల్లిస్తున్నట్లయితే, యజమాని నుండి రసీదు తీసుకొని తప్పక డిడిఒకు సమర్పించాలి. అలాగే ఇంటి అద్దె సం॥కి ఒక లక్ష మించియుంటే ఇంటి యజమాని నుండి రసీదు మరియు అతని పాన్ తప్పక డిడిఒకు సమర్పించాలి.

22. ఇల్లు కొనడానికి/కట్టుకోవడానికి అప్పు తీసుకొని, ఆ ఇంటిలో నివసిస్తూ ఉంటే, అటువంటి అప్పు మీద చెల్లించే వడ్డీ ఈ క్రింది మొత్తాలలో మినహాయింపు వుంటుంది సెక్షన్-24

(ఎ) అప్పు 2014-15 మరియు ఆ తరువాత తీసుకుంటే చెల్లించిన వడ్డీ గరిష్టంగా రూ.2,00,000 వరకు మినహాయింపు కలదు.

(బి) అప్పు 2001-02 నుండి 2013-14 మధ్య తీసుకుంటే చెల్లించిన వడ్డీ గరిష్టంగా 1,50,000వరకు మినహాయింపు కలదు.

(సి) అప్పు 2001-02 కంటే ముందు తీసుకుంటే చెల్లించిన వడ్డీ గరిష్టంగా రూ.30,000 మినహాయింపు కలదు.

23. అప్పు ఇంటి రిపేర్లు, రెన్యూవల్ రీకన్‌స్ట్రక్షన్ కోసము తీసుకుంటే, పైన తెలిపిన మినహాయింపు లభించును. అలాగే ఎంత వడ్డీ రూపంలో చెల్లించారో ఆయా సంస్థల నుండి సర్టిఫికెట్ తీసుకొని, డిడిఒకు సమర్పించాలి.

24. కన్వేషన్ అలవెన్సు ఆదాయ పన్ను నుండి మినహాయింపు కలదు. సెక్షన్ 10(14)

25. జీతాలు/పెన్షనర్లపై ఆదాయ పన్ను రికవరీ చేసే డిడిఓలు ఎంత పన్ను రికవరీ చేసారో తెలపుతూ ఫారమ్ - 16ను జారీ చేయాలి.

26. ప్రతి డిడిఓ జూన్ 30లోపల తమ ఉద్యోగులు/పెన్షనర్ల నుండి ఎంత ఆదాయ పన్ను రికవరీ చేసారో తెలియజేస్తూ ఫారమ్ - 24లో రిటర్న్ దాఖలు చేయాలి.

27. చాప్టర్ VI(A) క్రింద ఆదాయం నుండి సెక్షన్ 80సి నుండి 80యు వరకు ఈ క్రింద తెలిపిన మొత్తాల వరకు 2019-20లో మినహాయింపు కలదు. అయితే వెచ్చించిన మొత్తాలు తప్పక 2019-20లో వుండాలి.

| Section | Purpose | Amount of Deduction |
|---|---|---|
| 80-C | L.I.C Premium for Self, Spouse,Dependent Children AP/TSGLI, GIS, GPF/CPS Payment of HBA Principle Payment of Tution fee for (2) Children (Excluding Donation, Development Fee) Subsription to NSC VIII issue Contribution to UTI retirement Benifits plan Approved mutual funds U/s 10(23(D) Investment in UTI, Unit Limited Inusurance Plan Investment in a 5 years Post office time dipposit Account, .F.D's in Sheduled Bank Not less than 5 years Investment in a Sr.Citizen saving scheme | Upto Rs.1,50,000 |
| 80CCC | Premium paid towards IRDA Approved Pension Fund | upto Rs.1,50,000 |
| 80CCD(I)(a) | Amount Paid towards Approved Pension scheme of Central Govt.CPS/NPS | upto 10% of Basic+DA |
| 80CCE | 80C+80CCC+80CCD(I)(a) | Maximum Rs.1,50,000 |
| 80CCD(I)B | ఉద్యోగి CPS/NPSలో చెల్లించే మొత్తము 80CCEక్రింద రూ.1,50,000 వరకు మినహాయింపు చూపిన తరువాత మిగిలిన మొత్తములో రూ.50,000 ఈ సెక్షన్ క్రింద అదనంగా మినహాయింపు కలదు. | - |
| 80CCG | Investment in any Linked equitysavings scheme of Lock in period of (3) Years | పెట్టుబడి మొత్తంలో 50% గరిష్టంగా రూ.25000/ మూడు సం॥రాలు మినహాయింపు కలదు. |
| 80D | Health Checkup of self/Spouse/dependent Children | గరిష్టంగా రూ.25000/ |
| | Subcrpition of Govt .employee to CGHS/anyother state scheme | గరిష్టంగా రూ.25000/ |
| | Medical Insure Premium paid for Health Policy self/Spouse/dependent Children Medical inusrance Taken on Parents | గరిష్టంగా రూ.25000/ |
| | Health Insurance Policy taken for senior citizens | గరిష్టంగా రూ.50000/- |
| | Medical Expenditure on health of very Senior Citizens (Not taken any Policys) | గరిష్టంగా రూ.50000/- |
| 80-DD | 40శాతము అంగవైకల్యం కలిగి ఉద్యోగి/పెన్షనర్ మీద ఆధారపడిన కుటుంబ సభ్యుల పై చేసే వైద్య ఖర్చు లేక వారి సంక్షేముకై LIC/UTI చేసే డిపాజిట్లు | గరిష్టంగా రూ.75,000 |
| | 80శాతం అంగవైకల్యం ఉంటే | గరిష్టంగా రూ.1,25,000 |
| 80-DDB | మానసిక వ్యాధులు, నరాల వ్యాధులు, క్యాన్సర్, ఎయిడ్స్, మూత్రపిండాల వ్యాధులతో ఉన్న ఉద్యోగులు లేక వారిపై ఆధారపడిన సభ్యులపై చేసే వైద్య ఖర్చు | గరిష్టంగా రూ.40,000 |

| | | |
|---|---|---|
| | 60 సం॥రాలు పైబడిన సీనియర్ సిటిజెన్లపై | గరిష్టంగా రూ.1,00,000 |

**NOTE:** పై మినహాయింపు పొందాలంటే స్పెషలిస్టు డాక్టరు నుండి మందుల చీటిని పొందుపరచాల్సి వుంటుంది.

| | | |
|---|---|---|
| 80E | సీనియర్ సెకండరీ పరీక్ష పాసయ్యాక, చదివే పై చదువులకు ఉద్యోగులు కాని, వారి భాగస్వామికిగాని, పిల్లలకుకాని, తీసుకున్న విద్యా రుణాలపై చెల్లించిన వడ్డీ | పూర్తి మినహాయింపుకలదు మినహాయింపు (8)సం॥రాలు లభిస్తుంది. |

80EE 01.04.2016 నుండి 31.03.2017 ఆర్థిక సంవత్సరంలో, 40,00,000లోపు ఇంటి ఋణములు తీసుకొంటే, దానిపై చెల్లించే వడ్డీ సెక్షను 24కి అదనంగా 80EE క్రింద 1,00,000 మినహాయింపు కలదు.

| | | |
|---|---|---|
| 80G | PM Relif Fund/CM Relif Fund/Children Fund/ Funds to Universities స్వచ్ఛ్ భారత్, క్లీన్ గంగా కోసం ఇచ్చే డొనేషన్లు | వంద శాతం మినహాయింపు |
| | ఇతర సంస్థలకు ఇచ్చే, Donations to Any Charitable,Religious Institutions, | 50శాతం మినహాయింపు |

NOTE: 80DDB 80G (PMRF/CMRF కాకుండా మిగిలినవి) మినహాయింపు DDO చేయరాదు. సదరు ఉద్యోగులు తన రిటర్న్ దాఖలు చేసే క్రమంలో మినహాయింపుచేసుకోవాలి.

| | | |
|---|---|---|
| 80TTA | జాతీయ బ్యాంకులు, షెడ్యూల్డ్ బ్యాంకులు, సహకార బ్యాంకులు /పోస్టు ఆఫీసు సేవింగ్ అకౌంట్ ద్వారా పొందిన వడ్డీ మీద | రూ. 10,000వరకు పన్నులేదు |
| 80TTB | FD/RDలద్వారా సీనియర్ సిటిజన్లు పొందిన వడ్డీ | రూ. 50,000వరకు కానీ వీరికి |
| 80TTA | క్రింది మినహాయింపురాదు. | |
| 80(U) | 40శాతం అంగవైకల్యులైన ఉద్యోగులు/పెన్షనర్లు | రూ.75,000 |
| | 80శాతం అంగ వికలాంగులైన ఉద్యోగులు/పెన్షనర్లు | రూ.1,25,000 |

28. ఈ వ్యాసంలో చందాదారులకు, ఆదాయ పన్ను గురించి ప్రాథమిక అవగాహన కోసం వ్రాయబడినది. పూర్తి వివరాల కోసము, విషయాలు నిర్ధారించుకోవడానికి ఆదాయ పన్ను శాఖవారి అధికారిక వెబ్సైట్ Incometax india.gov.in లు చూడగలరు.

29. ఈ క్రింద తెలిపిన వివరాలతో ఉద్యోగి ఎంత ఆదాయ పన్ను చెల్లించాలో లెక్క చేయండి.

ప్రశ్న: 2019-20 ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగి ఆదాయము మరియు ఇతర వివరాలు

| **Income Rs.** | **Deductions Rs.** |
|---|---|
| Pay - 6,72,000 | House Rent Paid - 1,80,000 |
| DA - 1,68,000 | Educaion Loan Interest - 50,000 |
| HRA - 1,92,000 | Children Tution Fee - 1,00, 000 |
| CCA - 12,000 | GPF- 60,000 |
| CA - 24,000 | GPF(L) - 15,000 |
| Surrender - 36,000 leave value | AP/TSGLI- 30,000 |
| | AP/TSGLI (L) - 12,000 |
| Spl.Pay - 12,000 | GIS - 1,440 |
| Addtional pay - 57,000 | PT - 2,400 |
| Total - 11,73,000 | CMRF - 2500 |

జవాబు : 1. 2019-20 సంవత్సరంలో ఉద్యోగి మొత్తం ఆదాయం - రూ.11,73,000

<u>మినహాయింపులు/తగ్గింపులు</u>

2. ఇంటి అద్దె మినహాయింపు U/S 10(13A)

(ఎ) ఇంటి అద్దె అలవెన్సుగా పొందిన మొత్తం = 1,92,000

(బి) చెల్లించిన అద్దె - పే+డిఏలో 10శాతము 1,80,000-84,000 = **96,000(A)**

(సి) పే+డిఏలో 40శాతము - 3,36,000

3. వృత్తి పన్ను U/S 16 (iii) - 2,400

4. ప్రామాణిక తగ్గింపు U/S16(I)(a) - 50,000

5. **CMRF=U/S 80(G)** - 2,500

6. Conveyance Allowance U/S 10(14) -24,000

7. పిల్లల విద్యారుణంపై చెల్లించిన వడ్డీ U/S 80E-50000

**Toatal = 1,28,900(B)**

8. U/S 80CC E GPF - 60,000

AP/TSGLI - 30,000

GIS - 1440

Tution fee - 1,00,000

Total = 1,91,440

Limited to **1,50,000(C)**

9. పన్ను చెల్లించాల్సిన ఆదాయము Taxable income/Total Income రూ. 11,73,000-(A)(B)(C) = Rs.7,98,100

10. ఆదాయం పన్ను లెక్కింపు

(ఎ) రూ.2,50,000 - NIL

(బి) రూ.2,50001 నుండి రూ.5,00,000 వరకు-రూ.12,500

(సి) రూ.5,00001 నుండి రూ.7,98,100 - రూ.59,620

మొత్తము = రూ.72,120

11. Health of Education cess 4% - రూ.2,885

12. కట్టాల్సిన పన్ను. - రూ.75005